





ఆకట్టుకుంటున్న బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన

హెచ్‌ఎండీఏ ఖాళీ స్థలంలో ఏర్పాటు.. నేడే ఆఖరు









ఖైరతాబాద్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): అంతరిం చిపోతోన్న కుల వృత్తులను ప్రోత్సహిస్తూ, మార్కెట్లో వారి ఉత్ప త్తులకు డిమాండ్ పెరిగేలా చేస్తూ ఏర్పాటు చేసిన బీసీ కులవృత్తుల వస్తు వుల ప్రదర్శనకు నగరంలో మంచి ఆద రణ లభిస్తోంది. ఐమాక్స్ పక్కనున్న హెచ్ ఎండీఏ ఖాళీ స్థలంలో ఉన్న ఈ ప్రదర్శ నలో బీసీ కులవృత్తుల నిపుణులు పాల్గొని వారి ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారు. ఇక్కడి వస్తువులను చూస్తుంటే కళాకారుల ప్రతిభ, వారిలో ఉన్న నైపుణ్యత తెలుస్తున్నాయి. ఈ ప్రదర్శన నేటితో ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మార్కెట్‌లోకి కొత్తగా మట్టి రాఖీలు వచ్చాయి. కుమ్మరి కులస్థులు తయారు చేసిన మట్టి పాత్రలు, బోనం కుండలు, గణపతి విగ్రహాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. గౌడన్నలు తాటాకుతో చేసిన పండ్ల బుట్టలు, పూల బుట్టలు, ఫొటో దండలు, రొట్టెల బాక్స్ బ్యాగులు, నీరా, తాటి, ఈత బెల్లంను స్టాళ్లలో సందర్శకులు కొనుగోలు చేస్తున్నారు. మేదరి కుల స్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లలో వెదురుతో చేసిన సోఫాలు, ఫోల్డింగ్ కుర్చీలు, బొమ్మలు కనువిందు చేస్తున్నాయి. కమ్మరి, వడ్రంగి, పూసల వృత్తిదారులు తమ వస్తువులను, గృహోపకరణాలను అందుబాటులో ఉంచారు. నారాయణపేట చేనేత చీరలు, పోచంపల్లి ఇక్కత్ చీరలు ఉన్న స్టాళ్ల వద్ద మహిళలు సందడి చేస్తు న్నారు.



నైపుణ్యత అవసరం..

మా కుమ్మరి వృత్తిలో నైపుణ్యత చాలా అవసరం. నేటి ఫ్యాషన్ యుగానికి సరిపోయేలా తేలికపాటి మట్టితో రాఖీలు తయారు చేశాం. ఈసారి మార్కెట్లలో వీటికి మంచి గిరాకీ ఉంటుంది. మహిళల అలంకరణ వస్తువులైన హారాలు, కమ్మల సెట్లు, టెర్రికోట జువెలరీకి మంచి ఆదరణ లభిస్తుంది.

● ప్రేమలత, సంగారెడ్డి



మాకు శ్రమ ఎక్కువ

వెదురుతో అలంకరణ వస్తువులు, బొమ్మలు చేయాలంటే చాలా శ్రమిం చాల్సి ఉంటుంది. వెదురుతో బొమ్మలు, ఇతర వస్తువుల తయారీపై గిరిజను లకు, విద్యార్థులకు నాబార్డు తరఫున కూడా శిక్షణ ఇస్తుంటాను. మా లాంటి వారికి ఇలాంటి ప్రదర్శనలే ప్రోత్సాహకాలు. మాకు ఎలాంటి మిషన్లు లేవు. అన్నీ చేతితోనే చేయాలి. ఒక చిన్నబొమ్మ తయారీకి ఒక రోజు పడుతుంది.

● ఎల్లేష్, వెదురు కళాకారుడు, వనపర్తి



పీవీఆర్‌లో పూలే సినిమా చూస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, వీహెచ్

పూలే కృషి వల్లే బహుజనులు ఉన్నతస్థాయికి

● టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

పంజాగుట్ట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయిని చదివించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో పంజాగుట్ట పీవీఆర్ సినిమాస్‌లో శనివారం రాత్రి ప్రదర్శించిన పూలే సినిమాను చూశారు. అనంతరం మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ నేడు బహుజనులు చదువుకొని ఉన్నతస్థాయికి వచ్చారంటే జ్యోతిరావుపూలే కృషి వల్లే సాధ్యమైంద న్నారు. పూలే చిత్రానికి ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరి నట్లు తెలిపారు. చిత్రం చూసిన వారిలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్య క్షుడు వెంకటస్వామి, పలువురు కార్పొరేషన్‌ల చైర్మన్‌లు పాల్గొన్నారు.

టెన్నిస్ విజేత జెస్సీ



ట్రోఫీ అందిస్తున్న పురందేశ్వరి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి)/బంజారాహిల్స్: ఏటీఎఫ్ అండర్-14 దక్షిణాసియా టోర్నమెంట్‌లో జెస్సీ దీపక్ విజేతగా నిలిచింది. శనివారం జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన ఈ టోర్నీ సింగిల్స్ ఫైనల్లో జెస్సీ 6-0, 6-2తో అక్షితపై గెలిచింది. డబుల్స్ ఫైనల్లో ఖుషి-జెస్సీ జోడీ 6-0, 6-0తో రమేష్-పద్మప్రియ ద్వయంపై నెగ్గి, టైటిల్ సొంతం చేసుకుంది. ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు. తల్లిదండ్రులు పిల్లలను చదువుతోపాటు అన్నిరంగాల్లో ప్రోత్సహించాలని అప్పుడే వారు మానసికంగానూ, శారీరకంగానూ ఎంతో ఉత్సాహంగా ఉంటారని ఆమె అన్నారు.కార్యక్రమంలో దగ్గుబాటి వెంకటే శ్వరరావు, క్లబ్ సెక్రటరీ రాజేష్, కోశాధికారి రమేష్ చౌదరి పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎర్రగడ్డ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కా రానికి కృషి చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ డైరెక్టర్‌గా నియమితు లైన సంపత్ కుమార్ అన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనను తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ 1535 రాష్ట్ర అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు శనివారం కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి నగేష్, సలహాదారులు రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, విద్యుత్ సౌధ అధ్య క్షుడు అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి సుమధురి, నాయకులు అవిలాష్, అనంతరెడ్డి, సలీం, రాజు, సంజీవ్, సుధాకర్ పాల్గొన్నారు.

టీజీ జెన్కో డైరెక్టర్‌కు శుభాకాంక్షలు



ఎస్.వి.కుమార్‌రాజుకు శుభాకాంక్షలు చెబుతున్న అంజయ్య, తదితరులు

హైదరాబాద్ సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ టీజీ జెన్కో డైరెక్టర్‌గా నియామకమైన ఎస్.వి.కుమార్ రాజుకు విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ఆధ్వ ర్యంలో నాయకులు శనివారం సోమాజిగూడ విద్యుత్‌సౌధలో శుభాకాంక్షలు తెలి పారు. సుదీర్ఘ అనుభవం కలిగిన ఎస్.వి.కుమార్ రాజును హెచ్‌ఆర్, ఐఆర్ డైరె క్టర్‌గా నియమించడం వారి అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి సంస్థ అభివృద్ధి కోసం పారదర్శక నియామకాలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీజీ జెన్కో సీఎండీ ఎస్.హరీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షరీఫ్, జాయింట్ సెక్రటరీ స్వామి, మహిళా కార్యదర్శి అను రాధ, శ్రీనివాస్, రామకృష్ణ, అపర్ణ, వేణు, రమణ పాల్గొన్నారు.

నిమ్స్ వైద్యులకు సత్కారం

నిమ్స్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో డయాలసిస్ చేసుకున్న రోగులు ఆ విభాగం వైద్యులను సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. సుమారు 900 మంది రోగులకు ప్రతీ నెల ప్రభుత్వం నుంచి రూ.2,016 పెన్షన్, బస్‌పాస్‌లు వచ్చేలా వైద్యులు కృషి చేశారు. శనివారం నిమ్స్ ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో నిమ్స్ కిడ్నీ పేషెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెఫ్రాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ శ్రీ భూషణ్ రాజు, ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్ స్వర్ణలత, పీఆర్‌వో సత్యగౌడ్‌ను శాలువాతో సత్కరించారు. పెన్షన్లు, బస్‌పాస్‌లు వచ్చేలా కృషి చేసిన నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బీరప్పకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, అల్తాఫ్, పాషామియా, కె.ఎస్.రావు, పార్వతి, రఘు పాల్గొన్నారు.

బస్తీబాటతో సమస్యలు పరిష్కారం

బోరబండ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బస్తీబాట కార్యక్రమం ద్వారా సమ స్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే అవకాశం ఉంటుందని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి తెలిపారు. ఎస్పీఆర్ హిల్స్ ఓంనగర్, నేతాజీ సుభాష్‌చం ద్రబోస్‌నగర్‌లో అధికారులతో కలిసి శనివారం ఆయన పాదయాత్ర చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా సివరేజీ, తాగునీరు, వీధిదీ పాలు వంటి సదుపాయాలపైన ఆరా తీశారు. ఆయన దృష్టికి వచ్చిన కొన్ని సమ స్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. కార్యక్ర మంలో జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, వీధి దీపాల ఇన్‌చార్జి రాజేష్, ఎల క్ట్రికల్ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం భరతనాట్యం, కూ చిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై నుంచి వచ్చిన భరత నాట్య కళాకారిణి స్మృతి విక్రమ్ తన ప్రదర్శనలో పుష్పాంజలి, మయూర అల రింపు, శివస్తుతి, అభంగ్, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో నృత్య అకాడమీ ప్రత్యూష వారి శిష్యబృందంచే కూచిపూడి నృత్యంలో స్వరపల్లవి, వినాయక కౌతం, ఇందరికి అభయములిచ్చు, భజమానస, రామాయణ శబ్దం, జయము జయము, జతిస్వరం, తిల్లాన అంశాలను శివాని, సాన్విత సాయి, సాత్విక, అనన్య సాయి, అపూర్వి, సాన్విక, శ్రీజీవిత, హంసిక, సహస్ర, ధ్రితి, నిత్య, నేహా, ఐశ్వర్య, హాసవిత, దుర్గ, హిమశ్రీ మొదలైన వారు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.



గచ్చిబౌలి-కొండాపూర్ ఫ్లైఓవర్‌కు దివంగత మాజీ సీఎల్పీ నేత పి.జనార్దన్‌రెడ్డి పేరు పెట్టినందుకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞాపిక ఇచ్చి కృతజ్ఞతలు చెబుతున్న పీజేఆర్ తనయులు అనురాగినీరెడ్డి, పావనీరెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి, కుటుంబ సభ్యులు



బీఆర్‌ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌పై తప్పుడు కథనాలు ప్రసారం చేసిన ఛానల్స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ మహిళా నేతలు, లీగల్ సెల్ సభ్యులు

● హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

చైర్మన్ ఎన్నిక వాయిదాపై ఎలాంటి ఒత్తిడి లేదు : ఈవో

బంజారాహిల్స్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయం ట్రస్టు బోర్డు చైర్మన్ ఎన్నిక వాయిదా విషయంలో ఎలాంటి ఒత్తిడి లేదని, దేవాదాయ శాఖ పనులు ఉండడం వల్ల వాయిదా వేసినట్టు ఆలయ ఈవో శ్రీనివాస్‌శర్మ తెలిపారు. పాలక మండలిలో 14 మంది సభ్యులు రెండు దఫాలుగా ప్రమాణ స్వీకారం చేశారని, అనంతరం పది రోజుల్లో చైర్మన్ ఎన్నిక నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 27న ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. బోనాల వేడుకల్లో భాగంగా ఏనుగు కోసం కర్ణాటకకు వెళ్లి తాము అక్కడే చిక్కు కుపోవడం వల్ల ఎన్నిక వాయిదా వేసినట్టు చెప్పారు. ఈ వ్యవహారంపై ఎలాంటి తప్పుడు ఆలోచన లేదని కర్ణాటక నుంచి రాగానే కొత్త తేదీ ప్రకటించనున్నట్టు ఆయన వెల్లడించారు.

అసిస్టెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు

ఆలయ ఈవో, ఇన్‌స్పెక్టర్ ఇస్తున్న వివరాలు పొంతన లేకుండా ఉన్నాయని, చైర్మన్ ఎన్నికను పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ పాలకమండలి పది మంది సభ్యుల తరఫున సభ్యుడు సుబ్బారెడ్డి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమి షనర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. ఆలయ ఈవో చైర్మన్ ఎన్నిక తన పరిధిలో లేదని తమతో చెప్పారని, ఇప్పుడు తాను లేకపోవడం వల్ల వాయిదా వేసినట్టు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. అసిస్టెంట్ కమిషనర్ కలగజేసుకొని చైర్మన్ ఎన్నిక సజావుగా సాగేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

రైలు పట్టాలపై కారు నడిపిన యువతికి మానసిక ఆస్పత్రిలో చికిత్స

ఎర్రగడ్డ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలపై కారు నడిపి హల్ చల్ సృష్టించిన యువతికి ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో చికిత్స అంది స్తున్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 34 సంవత్సరాల యువతి శంకర్‌పల్లి సమీపంలో రైలు పట్టాలపై ఏడు కిలోమీటర్ల మేర కారు నడిపి హల్‌చల్ చేసిన విషయం విదితమే. దాంతో ఆమె మానసిక పరిస్థితి సరిగా లేదని గ్రహించిన పోలీసులు, ఆర్‌పీఎఫ్ సిబ్బంది ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోని అక్యూట్ సైకియాట్రిక్ కేర్ యూనిట్(ఏపీ సీయూ) వార్డులో ఆమెను అడ్మిట్ చేసుకొని చికిత్సను అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. భర్తతో విడిపోవడం, తల్లిదండ్రులు సహకరించకపో వడం, ఉద్యోగం పోవడం వల్ల మానసికంగా కుంగిపోయి ఆమె ఇలా ప్రవ ర్తించి ఉండవచ్చని వైద్యులు చెబుతున్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

ఎర్రగడ్డ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కాలనీలు, బస్తీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సూచిం చారు. శనివారం ఎర్రగడ్డలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ గంటా మల్లేష్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆలయ కమిటీ సభ్యులు ఎంతో సహకరించారన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ హరీష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు శీలం రాజకుమార్ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి గంటా శ్రీని వాస్, స్థానిక నాయకులు అశోక్‌చంద్, రసూల్, షేక్ సజ్జత్, అహ్మద్, మహ్మద్, గంట హనుమంతు, రాజు, స్వామి, దాసు, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

హైటెక్ సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వైఆర్పీ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో 250 మంది పేద విద్యార్థులకు రూ.8.15 లక్షల స్కాలర్‌షిప్‌లను శనివారం కావూరిహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యెలిశాల రవిప్రసాద్ మాట్లాడుతూ తాము ఆర్థిక సాయం చేసిన వారంతా ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. కార్యక్రమంలో యెలి శాల హేమచంద్ర, యెలిశాల శరత్ చంద్ర, యామ దయాకర్, ఆడెళ్ల కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ధర్నా



ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

బోరబండ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బోరబండ పరిసర ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని బీజేపీ నాయ కులు డిమాండ్ చేశారు. బోరబండ డివిజన్ సైట్-2 కాలనీ జల మండలి కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో శనివారం వారు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్య క్షుడు లంకాల దీపక్‌రెడ్డి మాట్లాడుతూ నిర్ణీత వేళల్లో నీటి సరఫరా చేయాలని, కలుషిత జలాలను అరికట్టాలని, రహదారులపై మురు గునీరు పారకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బలహీ నవర్గాల కాలనీ, ఎస్పీఆర్ హిల్స్ ప్రాంతంలో పైపులైన్ కోసం తవ్విన రహదారిని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం జల మండలి కార్యాలయంలో డీజీఎం ఎం.డి.వాహబ్, ఎస్పీఆర్ హిల్స్ విభాగం మేనేజర్ రాజేందర్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్ర మంలో బీజేపీ బోరబండ డివిజన్ అధ్యక్షుడు కొత్త వెంకటేష్, నగర, డివిజన్ నాయకులు కిలారి మనోహర్, అట్లూరి రామకృష్ణ, కొలన్ సత్యనారాయణ, షర్మిల జాదవ్, కాట్రాజ్ రాజ్ కుమార్, టి.లక్ష్మణ్, కృష్ణమోహన్, పూజారి చరణ్‌రెడ్డి, తీగల కృష్ణ, పులి రామ్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నపూర్ణ క్యాంటిన్ పేరు మార్చొద్దు



ఆర్‌వీ కర్ణన్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ కవితారెడ్డి

హైదరాబాద్ సిటీ/బంజారాహిల్స్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): అన్నపూర్ణ రూ.5 భోజన కేంద్రాలకు ఇందిరమ్మ పేరు పెట్టాలనే నిర్ణ యాన్ని ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని మాజీ మంత్రి, సనత్‌న గర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. జీహెచ్‌ఎం సీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయంపై చర్చ జరపాలని, అన్ని పార్టీల సభ్యుల అభిప్రాయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భోజన కేంద్రాలకు ఇందిరమ్మ పేరు పెట్టాలన్న స్టాండింగ్ కమిటీ తీర్మా నాన్ని నిరసిస్తూ శనివారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్ల ధర్నాలో ఆయన పాల్గొన్నారు. నగ రంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాణ్యమైన భోజనం రూ.5కే అందిం చాలని 20 అన్నపూర్ణ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఇవి మూతప డితే పట్టించుకోని సర్కార్ ఇప్పుడు పేరు మార్చాలనుకోవడం బాధాక రమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూరెడ్డి, వెంకటేశ్వ ర్‌రావు, సునీత, మన్నె కవిత పాల్గొన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధికి నాంది పీవీ సంస్కరణలు



పీవీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జ్వాలా నరసింహారావు, ప్రొ.ఘంటా చక్రపాణి

హైదరాబాద్ సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థిక అభివృ ద్ధికి మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు సంస్కరణలు నాంది పలికా యని డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ విశ్రాంత సీనియర్ అధ్యాపకులు వనం జ్వాలనరసింహారావు పేర్కొన్నారు. పీవీ నరసింహారావు 104వ జయంతిని పురస్కరించుకొని శని వారం జూబ్లీహిల్స్‌లోని డా.బి.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో స్మారకోపన్యాస కార్యక్రమాన్ని నిర్వ హించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా "బహుముఖ ప్రజ్ఞాశాలి భారతరత్న పీవీ నరసింహారావు దార్శనికత" అనే అంశంపై వనం జ్వాలానరసింహారావు స్మారకోపన్యాసం చేశారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ తెలంగాణా వైతాళి కుల జీవిత విశేషాలు, సమాజానికి వారు చేసిన సేవ లను భవిష్యత్‌తరాలకు అందించాలనే లక్ష్యంతోనే విశ్వవి ద్యాలయం క్రమం తప్పకుండా స్మారకోపన్యాలు నిర్వహి స్తుందన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ వర్సిటీ అకాడ మిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్ప చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్.విజయకృష్ణారెడ్డి, తెలుగు శాఖ ప్రొ.ఎన్.రజని, పీవీ కుటుంబసభ్యులు శేఖర్ మారంరాజు, వై.వి.చంద్రశేఖర్‌రావు, బోధన, బోధనేతర సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న ట్రస్టు బోర్డు సభ్యులు

ఎల్లమ్మ ఆలయం ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

అమీర్‌పేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బోనాల పండు గను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ట్రస్టు బోర్డును ఏర్పాటు చేసింది. మొత్తం 13 మంది సభ్యులతో ధర్మ కర్తలను నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈవో మహేందర్‌గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ సంధ్యా రాణి ఆధ్వర్యంలో శనివారం వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ హాజరయ్యారు.

ఉద్యోగులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

● ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్

హైదరాబాద్ సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ రంగంలో రాణిం చాలనుకునే ప్రతి ఒక్కరూ తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని నేష నల్ హెచ్‌ఆర్‌డీ నెట్‌వర్క్ (ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్) జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ అన్నారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ కార్యాల యాన్ని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌సింగ్ మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధిలో దేశ వ్యాప్తంగా మరింత ముందుకు వెళ్లడం, ఎక్సలెన్స్, సృజనాత్మకత, సుస్థిరాభివృద్ధి చాటేందుకు ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ కృషి చేస్తోంద న్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ హైదరాబాద్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ విపుల్ సింగ్ మాట్లాడుతూ హెచ్‌ఆర్ వృత్తినిపుణులకు ఇది ఒక డైనమిక్ వ్యవస్థను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ మాజీ అధ్యక్షులు, ఎగ్జి క్యూటివ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మనీ వైబ్ పుస్తకం విడుదల

హైదరాబాద్ సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణ, భావోద్వేగాల నియంత్రణపరంగా వచ్చిన మార్పులు, గుజరాతీ వ్యాపార విలువలే ప్రధా నంగా ఆనంద్ మెహతా రచించిన మనీ వైబ్ పుస్తకాన్ని శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. హైటెక్ సిటీలోని ఓ రెస్టారెంట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు బ్లాగర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు.

అందని సేవలు.. అపరిశుభ్ర కార్యాలయం

- అందుబాటులో ఉండని అధికారులు
- ఇదీ బౌద్ధనగర్ వార్డు కార్యాలయ పరిస్థితి

బౌద్ధనగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ బౌద్ధనగర్ వార్డు కార్యాలయంలో పౌరులకు సేవలు అందడం లేదు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించాల్సిన అధికారులు అందుబాటులో ఉండడం లేదు. ఫలితంగా సమస్యలను అధికారులకు విన్నవించుకుందామని వార్డు కార్యాలయానికి వచ్చిన వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు. కాలనీలోని సమస్యల పరిష్కారానికి బీఆర్‌ఎస్ హయాంలో వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, ట్యాక్స్, శానిటేషన్, జలమండలి, విద్యుత్, ఆరోగ్యశాఖ తదితర విభాగాల అధికారులు వార్డు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. మొదట్లో ప్రజలకు సత్వర సేవలందించిన అధికారులు.. ప్రస్తుతం అందుబాటులో ఉండడం లేదు. ఫలితంగా ప్రజలు అధికారుల సేవలను వినియోగించుకోలేకపోతున్నారు. ప్రసుత్తం బౌద్ధనగర్ వార్డు కార్యాలయంలో ఆపరేటర్ ఒక్కరే ఉన్నారు. ప్రజల ఫిర్యాదులను ఆయనే స్వీకరిస్తున్నారు. ప్రజల ఫిర్యాదులను మెయిల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపుతున్నట్టు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆయా విభాగాల అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

అపరిశుభ్రతకు నిలయంగా వార్డు కార్యాలయం..

బౌద్ధనగర్ జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. అధికారులకు కేటాయించిన గదులకు తాళాలుండడం, హాల్‌లో చెత్తాచెదారం పేరుకుపోయింది. కార్యాలయంలో బండలు నల్లగా మారాయి. కొన్ని చోట్ల బండలు పగిలి ఉన్నాయి. వార్డు కార్యాలయానికి వచ్చిన వారు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వార్డు కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచాలని పలువురు కోరుతున్నారు.



జీహెచ్‌ఎంసీ బౌద్ధనగర్ వార్డు కార్యాలయం


అపరిశుభ్రంగా ఉన్న వార్డు కార్యాలయం

అధికారులు అందుబాటులో ఉండాలి



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడం బాధాకరం. బౌద్ధనగర్ డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. అధికారులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలి.

- వల్లారపు శ్రీనివాస్‌కుమార్, టీడీపీ ఇన్‌చార్జి, సికింద్రాబాద్ నియోజకవర్గం

వార్డు కార్యాలయాలుండి ప్రయోజనం లేదు



స్థానిక సమస్యల పరిష్కారం కోసం వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేసినా ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం లేదు. అధికారుల నిర్లక్ష్యంతో పారిశుధ్యం, సీవరేజ్, తాగునీరు, విద్యుత్, తదితర సమస్యలు పరిష్కారం కావడం లేదు. అధికారులు అందుబాటులోకి వచ్చి సమస్యలు పరిష్కరించాలి.

- టీవీ కృష్ణ, వారాసిగూడ, స్థానికుడు


సమావేశంలో మాట్లాడుతున్న తలసాని

ఇళ్ల విషయంలో ఆందోళన చెందవద్దు

- తలసాని శ్రీనివాస్ యాదవ్

పద్మారావునగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఇళ్ల విషయంలో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్నింటికీ అండగా నిలుస్తానని సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న తమ బస్తీలోని ఇళ్లను రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించడంతో ఆందోళనకు గురైన బన్సీలాల్‌పేట్ డివిజన్ రామస్వామి కాంపౌండ్, బర్కల్ బస్తీ వాసులు శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలసి తమ ఆవేదనను వెలిబుచ్చారు. దీంతో ఆయన శనివారం ఆ బస్తీల్లో పర్యటించి, స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న మిమ్మల్ని ఎవరూ ఖాళీ చేయించలేరని, ధైర్యంగా ఉండాలని అన్నారు. బస్తీ వాసులకు పొజిషన్ సర్టిఫికెట్ అందించే బాధ్యత నాది అని తెలిపారు. కలెక్టర్‌తో మాట్లాడగా కోర్టు ఆదేశాల మేరకే అధికారులు సర్వే నిర్వహించినట్లు తెలిపారని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఎలాంటి పోరాటానికైనా తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత, ముషీరాబాద్ తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్, జలమండలి అధికారి ఆశిష్, డీఈ ఆంజనేయులు, వెంకటేశన్‌రాజు, లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్, కుమార్ యాదవ్, మహేందర్‌గౌడ్, నాగభూషణం, బస్తీవాసులు పాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి కాదు ఎమ్మెల్సీ కవితపై నర్సింగరావు ఫైర్


నర్సింగరావు

తిరుమలగిరి జూన్ 28(ఆంధ్రజ్యోతి): పోలవరం, బనకచర్ల లింకు ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు విరమించుకోవాలని టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సెగ్మెంట్ అడ్‌హాక్ కమిటీ సభ్యుడు జనగామ నర్సింగరావు డిమాండ్ చేశారు. శనివారం బొల్లారంలోని తన కార్యాలయంలో మాట్లాడారు. కృష్ణా, గోదావరి జలాలను రెండు తెలుగు రాష్ట్రాలు ఎవరి వాటా ఎంతో, ఎలా వినియోగించుకోవాలో ఇరు రాష్ట్రాల సీఎంలు సంప్రదింపుల ద్వారా మాట్లాడుకోవాల్సిన అంశమని ఈ విషయంలో కవితకు ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు. కవిత జోక్యం చేసుకోవడం సరైంది కాదని విమర్శించారు.


జీహెచ్‌ఎంసీ ఏఈ అషిష్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

పెండింగ్ పనులు పూర్తిచేయాలని వినతి

అడ్డగుట్ట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట డివిజన్‌లో ఉన్న పెండింగ్ పనులను పూర్తిచేయాలని కోరుతూ బీజేపీ నేతలు శనివారం తుకారాంగేట్‌లోని వార్డు కార్యాలయంలో ఏఈ అషిష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బీజేపీ సీనియర్ నాయకుడు హంసరాజు, ఉదయ్‌యాదవ్‌లు మాట్లాడుతూ తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న బాబు జగ్జీవన్ రాం కమ్యూనిటీ హాలు భవనంపై మొదటి అంతస్తు నిర్మాణానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిధుల కింద వెంటనే పనులు ప్రారంభించాలి. ఆర్‌ఆర్‌సీ మైదానం నుంచి తుకారాంగేట్ పహాడి హనుమాన్ ఆలయం వరకు నూతన రోడ్డు, బోనాల పండుగ సందర్భంగా తుకారాంగేట్ నుంచి ఈస్ట్ మారేడుపల్లి అడ్డగుట్ట వరకు గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతూ ఏఈకి వినతిపత్రం సమర్పించారు. ఏఈని కలిసిన వారిలో బీజేపీ నేతలు హంసరాజు, శివప్రసాద్, ఉదయ్ యాదవ్, శివాజీ, రాజులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్‌ఎఫ్ ఓయూ కార్యదర్శి సత్య

ఓయూ పీహెచ్‌డీ సీట్ల సంఖ్యను పెంచాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ 2025-పీహెచ్‌డీ సీట్ల సంఖ్యను పెంచాలని, పీహెచ్‌డీ అడ్మిషన్ ప్రక్రియలో యునివర్సిటీ అధికారులు తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఏఐఎస్‌ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ ఓయూ అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, నెల్లి సత్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సును 65 సంవత్సరాలు పెంచిన కారణంగా ప్రతి ఒక్క ప్రొఫెసర్‌కు గైడ్ షిప్ ఇచ్చి పీహెచ్‌డీ అడ్మిషన్ సంఖ్యను పెంచాలన్నారు. ఫీజుల చెల్లించ లేక చాలా మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకి అప్లై చేసుకోలేకపోయారని, మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ ఓయూ ఉపాధ్యక్షుడు ఉప్పల ఉదయ్ కుమార్, అశ్విన్, ఐఎస్‌ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కరణ్, సతీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


రైల్వే జీఎం ఎ.కె.జైన్‌ని సత్కరిస్తున్న అధికారులు

రైల్వే జీఎంకు ఆత్మీయ వీడ్కోలు

చిలకలగూడ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో శుక్రవారం రాత్రి రైల్వే ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలాఖరుకి పదవీ విరమణ చేయనున్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ని ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎ.కె.జైన్ మాట్లాడుతూ 8 సంవత్సరాలు జోన్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహించానని తెలిపారు. ప్రధానితో కలిసి వర్చువల్‌గా 2023 ఏప్రిల్ 8న వందేభారత్ రైలు తిరుపతికి పచ్చ జండా ఊపిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం, ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రారంభం మరచిపోలేని సంఘటనలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి డి.ఎస్. రామారావు, వివిధ శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. గాయనీ గాయకులు వినోద్ బాబు, అంతర మజుందార్ హిందీ పాటలతో అలరించగా వ్యాఖ్యాతగా మాజీ ప్రజా సంబంధాల అధికారి షకీల్ వ్యవహరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులకు జరిమానా, జైలుశిక్ష

తిరుమలగిరి జూన్ 28(ఆంధ్రజ్యోతి): నగర ట్రాఫిక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు సూచనల మేరకు తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పాఠశాల వాహనాలను నడుపుతున్న సుమారు 28 మంది డ్రైవర్లకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేశారు. పట్టుబడిన వ్యక్తులను నాంపల్లి లోని అత్యున్నత న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. అందులో 20 మందికి జరిమానా విధించగా మిగితా 8 మందికి జరిమానా తో పాటు జైలు శిక్ష ను కూడా విధించారు. పాఠశాల వాహనాలు నడుపుతున్న డ్రైవర్లపై యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ శంకర్ రాజు పిలుపునిచ్చారు.

కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 3వ వార్డు కార్ఖానా మసీదు ప్రాంతంలో రూ.56 లక్షలతో ప్రభుత్వ ప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ అభివృద్ధికి సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అందుకే కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నారని, పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిధులు సకాలంలో వస్తున్నందున పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బాణుక నర్మద తదితరులు పాల్గొన్నారు.

రేపు మెగా హెల్త్ క్యాంప్

బోయినపల్లి పెన్షన్‌లైన్ వాలీబాల్ గ్రౌండ్‌లో శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు శ్రీగణేష్ తెలిపారు. లయన్స్ క్లబ్ మారేడుపల్లి సహకారంతో నిర్వహించే ఈ క్యాంప్‌లో పేద ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కాగా కంటి ఆపరేషన్ల కోసం లయన్స్ క్లబ్ మారేడుపల్లికి ఆయన రెండు లక్షల రూపాయిల విరాళం అందచేశారు.


భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

బోయినపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 6వ వార్డు అంబేడ్కర్‌నగర్‌లో నూతన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకై పార్టీలకు అతీతంగా నిధులు సమకూర్చుతూ అభివృద్ధి చేపడతామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దం బలవంతరెడ్డి, రాజు, లక్ష్మి, మధు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అవార్డులతో విద్యార్థులకు మరింత ప్రోత్సాహం

రాంనగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): అవార్డులు విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి పేర్కొన్నారు. పోటీపరీక్షల్లో పాల్గొనే విద్యార్థుల్లో నూతన అంశాలను నేర్చుకోవాలనే ఆకాంక్ష పెంపొందుతుందని అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు సెమ్స్ నేషనల్ అవార్డులు-2025 ప్రదానం చేశారు. సంస్థ కన్వీనర్ అరుకాల రాంచంద్రరెడ్డి, అధ్యక్షుడు రాఘవ, డైరెక్టర్ జయప్రసాద్, శేఖర్, అస్లాం, శశికళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర, జాతీయస్థాయి అవార్డులను విద్యార్థులకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, ఒలంపియాడ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ప్రముఖ మోటివేటర్ కేవీ.ప్రదీప్‌కుమార్, స్కేటింగ్ ప్రపంచ చాంపియన్, అర్జున్ అవార్డు గ్రహీత అనూప్‌కుమార్, తెలంగాణ సైన్స్ ఫెయిర్ అకాడమీ ఉపాధ్యక్షుడు జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేస్తున్న గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి తదితరులు

రైలుకింద పడి రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆత్మహత్య

బర్కత్‌పుర, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సమస్యలతో సతమతమవుతున్న రిటైర్డ్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాదకర సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఎం.హనుమంతరావు(77) రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆయనకు భార్య, కుమార్తె, ముగ్గురు కుమారులు ఉండగా, రెండో కుమారుడు ఇటీవల మృతి చెందాడు. కుటుంబ సమస్యలతో సతమతమువుతున్న హనుమంతరావు శుక్రవారం అర్ధరాత్రి విద్యానగర్ - జామైఉస్మానియా రైల్వే స్టేషన్ల నడుమ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం సమాచారం అందుకున్న కాచిగూడ రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం అనంతరం కుమారుడు శ్రీనివాసరావుకు అందజేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రైలు ప్రయాణికుడి బ్యాగు చోరీ

రైలు ప్రయాణికుడి బ్యాగును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన అనూప్‌గవార్ ఏపీ సంపర్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో కాచిగూడకు వస్తున్నాడు. ఆలేరు రైల్వే స్టేషన్ సమీపంలో ఆయన బ్యాగును దొంగలు తస్కరించారు. బ్యాగులో రెండు సెల్‌ఫోన్‌లు, వెయ్యి రూపాయల నగదు ఉన్నాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం నల్గొండ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.


ఉద్యమకారుల జేఏసీ సదస్సులో పాల్గొన్న జస్టిస్ చంద్ర కుమార్, యాదగిరి, రాంరెడ్డి తదితరులు

ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

రాంనగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని జస్టిస్ బి.చంద్రకుమార్ డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నేతలు మోహన్ బైరాగి, చంద్రన్నప్రసాద్, కుమార్‌స్వామి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరన్నరకాలం గడచినా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుల్తాన్ యాదగిరి, లావణ్య, యాదగిరి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి మార్కెట్ అభివృద్ధికి సహకరించండి

- మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌కు కమిటీ వినతి

సికింద్రాబాద్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సురేందర్ మోహన్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ రాగీరు ఆనంద్‌బాబు, వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్, సభ్యులు విజ్ఞప్తి చేశారు. శనివారం మార్కెట్‌ను సందర్శించిన సురేందర్ మోహన్‌కు వారు మార్కెట్ గురించి వివరించారు. మార్కెట్ అభివృద్ధి కోసం, రైతులు, హమాలీల సౌకర్యార్థం రూపొందించిన ప్రతిపాదనల గురించి తెలిపారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి, మంచినీటి కనెక్షన్ల కోసం ప్రతిపాదనలు రూపిందించి, ఉన్నతాధికారులకు పంపామని, వాటిని తక్షణమే ఆమోదించి, పనులు ప్రారంభయ్యేలా చూడాలని కోరారు. కొత్త వే బ్రిడ్జిని ఏర్పాటు చేయడంగాని, మరమ్మతులు చేయడం గాని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్య శిబిరం

రైతులు, హమాలీలు, కమిషన్ ఏజంట్ల సౌకర్యార్థం శనివారం బోయినపల్లి మార్కెట్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 800మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అమీర్‌పేట్‌కు చెందిన మెడిస్టార్ ఆస్పత్రి వైద్యులు, నర్సులు వైద్య పరీక్షలు జరిపారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ఆస్పత్రి ఎండీ డాక్టర్ వెంకటేశ్వర్లు, సీఈఓ రాజా, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంతోష్, డాక్టర్ మాధురి, డాక్టర్ షెరజ్, నజీం, పెంచలయ్య, నవీన్, సంధ్యారాణిలకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.


సురేందర్ మోహన్‌ను సత్కరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రాగీరు ఆనంద్‌బాబు తదితరులు


షెడ్డును కూల్చివేసిన స్థలం

ఆక్రమణకు గురైన స్థలం స్వాధీనం

మారేడుపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఆక్రమణకు గురైన లిడ్‌క్యాప్ సంస్థ స్థలాన్ని శనివారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఓల్డ్ మారేడుపల్లిలోని 402 చదరపు గజాల విస్తీర్ణంలోని 66 గజాల స్థలాన్ని ప్రభాకర్ రెడ్డి, అరుణలు ఆక్రమించుకున్నట్లు సంస్థ అధికారులు తెలిపారు. విషయం తెలుసుకున్న లిడ్‌క్యాప్ అధికారులు 2013లో కోర్టును ఆశ్రయించారు. సికింద్రాబాద్ కోర్టు ఫస్ట్ అడిషనల్ జడ్జి ఆక్రమణదారునికి రూ.81 వేల జరిమానా విధించడంతో పాటు ఆక్రమణకు గురైన షెడ్డును స్వాధీనం చేసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర లిడ్‌క్యాప్ సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆదేశాల మేరకు శనివారం సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరం, తహసీల్దార్ భీమయ్య గౌడ్, లిడ్‌క్యాప్ ల్యాండ్ ప్రొటెక్షన్ అధికారి భిక్షనాయక్, మారేడుపల్లి ఇన్‌స్పెక్టర్ వెంకటేశం, నేతృత్వంలో షెడ్డును తొలగించి స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

హోలీ ఫ్యామిలీ చర్చిలో వేడుకలు

తిరుమలగిరి జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి హోలీ ఫ్యామిలీ చర్చిలో సేక్రెడ్ హార్ట్ ఆఫ్ జీసస్ పండుగ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. చర్చి ఫాదర్ కే.మారెడ్డి ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. అనంతరం యేసు ప్రభును చర్చి ప్రాంగణంలో ఊరేగించారు. పరిసర ప్రాంతాలకు చెందిన చర్చి సంఘం సభ్యులు ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం కోఆర్డినేటర్ రేమండ్ హార్వర్డ్, చర్చి పారిస్ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షుడు మైఖెల్ అబ్రహం, నరేష్, హ్యారీ, జేమ్స్ సిల్వెస్టర్, మెల్విన్ బెనెడిక్, సాంసన్‌లు పాల్గొన్నారు.


యేసుప్రభుకు పూలమాలలు వేస్తున్న చర్చి ఫాదర్


ఫిర్యాదు అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

న్యూస్ చానల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ సునీత ఫిర్యాదు

చిలకలగూడ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తప్పుడు కథనాలు ప్రసారం చేసిన మహా న్యూస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బషీర్‌బాగ్‌లోని సైబర్ క్రైమ్ పోలీసులకు మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత బీఆర్‌ఎస్ లీగల్ టీమ్, మహిళా నాయకులతో కలిసి శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్తలు ప్రచురించటంలో యాజమాన్యాలు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అవసరమైన చట్టాలు తెచ్చి, వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కుంభాభిషేకం



రసూల్‌పురా హాకీ స్టేడియం సమీపంలోని శ్రీనల్లపోచమ్మ దేవాలయంలో కుంభాభిషేక మహోత్సవం శనివారం కనుల పండువగా జరిగింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పూజలు జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ రఘురామన్, అధ్యక్షుడు శ్యామ్, శ్రీహరి, గోపాల్, సుదర్శన్, శ్యామ్‌రాజ్, నరేందర్ పాల్గొన్నారు.

- సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి



అక్షరాభ్యాసం

అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్‌నగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం మదర్స్ కమిటీ, బాలల హక్కుల పరిరక్షణ సమితి బృందం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి